# హేట్సాఫ్

-ఐ.వి. చంద్రశేఖర్

సాయంత్రం ఆరు గంటలవుతోంది సమయం.

చల్లని పిల్ల గాలులు మృదువుగా తాకుతున్నాయి. పాప్ మ్యూజిక్ సవ్వడి మంద్రంగా విన్పిస్తోంది. వంపు సొంపులతో హొయలొలికిస్తూ లయబద్ధంగా డాన్స్ చేస్తూ కైపుగా కస్టమర్స్‌ను వెర్రెక్కిస్తున్నారు అందమైన క్యాబరే డాన్సర్స్. అక్కడున్న వారంతా ఆడ-మగ భేదం లేకుండా పిచ్చిపిచ్చిగా-పచ్చిపచ్చిగా రెచ్చిపోతూ కృత్రిమ సుఖాల కోసం అర్రులు చాస్తున్నారు ఆ ఫేమస్ బార్ అండ్ రెస్టారెంట్‌లో. సంపన్నులు మాత్రమే వెళ్ళగల అతి ఖరీదైన ప్రదేశం అది.

అక్కడ ఓ కార్నర్ టేబుల్ దగ్గర కూర్చుని డ్రింక్ చేస్తున్న ఒక వ్యక్తి మాత్రం ఇవేవీ పట్టించుకోవట్లేదు. అలా పెగ్ మీద పెగ్ తీసుకుంటూనే వున్నాడు. ఆ మసక వెలుతురులో కూడ అతని కళ్ళు అగ్ని గోళాల్లా ఎర్రగా మండుతున్నట్లున్నాయి. ఆవేశంతో ముక్కు పుటాలదురుతున్నాయి. అసహనంగా కణతలు వత్తుకుంటున్నాడు. ఏదో టెన్షన్ ఫీలవుతూ నెర్వస్‌గా వున్నాడు ఆ వ్యక్తి. అతనే... అరవింద్.

అరవింద్ ఒక ఫేమస్ ఛార్టర్డ్ అకౌంటెంట్. చాలా పెద్ద పెద్ద కంపెనీలు డీల్ చేస్తుంటాడు. జంట నగరాలలో అతని పేరు తెలియని బిజినెస్ పర్సన్ ఎవరూ ఉండరు. రెండు చేతులా మంచి సంపాదన.

ఒక మోస్తరు పొడవు, నలుపు రంగు, కొద్దిగా ఎత్తయిన పలు వరుస. చిన్నపాటి బొజ్జ. మరీ అంద వికారి కాకపోయినా అందగాడు మాత్రం కాడు. అయితేనేం తెలివితేటలు, చురుకుదనం, వృత్తి నైపుణ్యాంలో మాత్రం నంబర్ వన్.

ఈ మధ్యనే అరవింద్‌కు అంకితతో వివాహమైంది.

అంకిత కూడా సంపన్న కుటుంబానికి చెందిన అమ్మాయే. వాళ్ళ తండ్రికి ఓ రెండు సినిమా థియేటర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఓ ఫైనాన్స్ కంపెనీ వున్నాయి. వీటన్నిటికీ అరవిందే సి.ఎ.

అంకిత ఎం.బి.ఎ. పూర్తి చేసి తనకు ఉన్న పర్సనల్ ఇంట్రెస్ట్ వలన టి.వి. యాంకర్‌గా చేస్తూ మంచి పేరు, ఫాన్ ఫాలోయింగ్ తెచ్చుకుంది.

పసిడి ఛాయలో అయిదున్నర అడుగుల ఎత్తుతో, కోల ముఖం, విశాలమైన కళ్ళు, చక్కని పలువరుస, ఎప్పుడూ చెదరని చిరునవ్వుతో, మంచి ఫిజిక్‌తో మిసమిసలాడుతూ ఎప్పుడూ ఫ్రెష్ ఆపిల్‌లా వుంటుంది అంకిత.

ఆమె రూపం, ఆకర్షణ, టాలెంట్, విలక్షణమైన యాంకరింగ్ వలన అతి త్వరలోనే నంబర్ వన్ యాంకర్‌గా క్రేజ్ సంపాదించుకుంది అంకిత.

అరవింద్, అంకితల కుటుంబాల మధ్య ఉన్న పరిచయం సరిసమాన స్థితిగతులు- అన్నీ కుదరడం చేత వీరిద్దరికీ అరేంజ్‌డ్ మ్యారేజి జరిగింది రంగరంగ వైభవంగా.

అదిగో- అప్పట్నుంచే అరవింద్‌కు తలనొప్పి మొదలైంది. పెళ్ళిలోనే ఫ్రెండ్స్ అంతా 'కాకి ముక్కుకు దొండపండు' అని ఏడ్పించారు. టి.వి. యాంకర్‌గా గ్లామర్ ఫీల్డ్‌లో వుండటం చేత, పెళ్ళికి వచ్చిన వాళ్ళంతా అంకితకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇచ్చారు.

అందుకు తగ్గట్టుగా అరవింద్ మితభాషి. రిజర్వ్‌డ్‌గా వుంటాడు. మొహమాటస్తుడు. కాని అంకిత అలా కాదు. ఎక్కడైనా అడ్జస్టయిపోతుంది. ఎంత క్రొత్తవారితోనైనా ఇట్టే కలిసిపోతుంది. అందరితో ఫ్రీగా మూవ్ అవుతుంది. కాబట్టి సహజంగానే అంకితకు ఫ్రెండ్స్ సర్కిల్ ఎక్కువ.

సరిగ్గా, ఇక్కడే అరవింద్ అహం దెబ్బతింది. అంతేకాక తన కన్నా అంకిత బాగా అందగత్తె అని, తనకన్నా ఆమెకే పేరు ప్రఖ్యాతులు ఎక్కువ అని, తన కన్నా ఆమే గొప్ప- అనే ఇన్ఫీరియారిటీ



కాంప్లెక్స్ మొదలైంది.

అందరూ అంకితను తనకు కాకుండా చేస్తారేమోనన్న బాధ, తను అందంగా లేడు కనుక అంకిత కూడా తనను మోసం చేస్తుందేమో, తనను వంచిస్తుందేమో అనే అనుమానం, ఆవేదన అరవింద్‌లో రోజురోజుకూ ఎక్కువ కాసాగాయి.

సౌందర్యం, సంపద, పేరు-ప్రఖ్యాతులు ఉన్న అమ్మాయి భార్యగా వస్తుందని సంతోషించాడే గాని ఇలాంటి విపత్కర పరిస్థితి ఎదురౌతుందని అరవింద్ ఊహించలేదు. అలా ఊహించి వుంటే అసలు అంకితను చేసుకునే వాడే కాదేమో. లేదంటే తన జాబ్‌కు గుడ్‌బై చెప్పమనైనా చెప్పేవాడేమో.

బట్, నౌ ఇట్స్ టూ లేట్.

రోజంతా ఇటువంటి ఆలోచనలతో స్థిమితం లేకుండాపోతోంది అతనికి. ఇలా పెరిగి పెద్దవైన ఉక్రోషం, ఇన్ఫీరియారిటీ, అవమానం, అనుమానం, ఈర్ష్య, అసూయ అన్నీ కలిసి అరవింద్‌ని పిచ్చివాడిని చేస్తున్నాయి. అతనిలోని వివేకం నశించిపోయింది. ఉచ్చం-నీచం

మరచిపోయాడు. తనలో తనే కుమిలిపోతూ ప్రతి విషయానికి ఆమెను అనుమానించే స్థితికి దిగజారాడు అతను.

అయితే, ఇవేవీ ఎప్పుడూ బయటపడనీయలేదు అరవింద్. అంకితతో మామూలుగానే వుండేవాడు. అరవింద్ ఆలోచనలు, భావాలు, కల్మషం ఏవీ కూడా ఆమెకు తెలియవు.

✧ ✧ ✧

ఒక వారం నుండి అరవింద్ ఆలోచనలు మరింత వికృత రూపం దాల్చాయి. అంకిత పట్ల అతనిలోని అనుమానం పెనుభూతమై కూర్చుంది. అందుకు కారణం- ఒక వ్యక్తి డైలీ ఒక గంటసేపు అంకిత రూంలో గడుపుతున్నాడు.

అంకిత మాత్రం, అతను ఒక టి.వి. సీరియల్ డైరెక్టర్ అని, ఆమెను హీరోయిన్‌గా పెట్టి ఒక లేడీ ఓరియెంటెడ్ మెగా సీరియల్ నిర్మించేందుకు స్టోరీ డిస్కషన్ కొరకు వస్తున్నాడని చెప్పింది. అందుకు తన పర్మిషన్ అడిగింది. అప్పటికి తను సరే అన్నాడు.

పైకి అలా అన్నాడే కాని అతని మనసులో మాత్రం ఒక భయంకరమైన పథకం రూపుదిద్దుకోసాగింది.

✧ ✧ ✧

"యస్... ఇవాళ ఎలాగైనా సరే అంకిత వ్యవహారం తేల్చెయ్యాలి. ఆమెకు తెలియకుండానే ఆమె రూంలో దాక్కుని వాళ్ళను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలి. అలా కనుక జరిగితే మాత్రం ఇద్దరినీ స్పాట్‌లో ఫినిష్ చేయడానికి కూడా తను వెనుకాడకూడదు" అని నిర్ణయించుకుని మెల్లిగా బార్ నుండి బయటికి నడిచాడు అరవింద్.

✧ ✧ ✧

"వెల్, అంకితా. ఇవ్వాల్టితో మన స్టోరీ డిస్కషన్స్ పూర్తి అయ్యాయి. ఇహ నువ్వు కనుక మన అగ్రిమెంట్ మీద సైన్ చేసి కాల్షీట్స్ ఇస్తే మేము షూటింగ్‌కు ప్లాన్ చేసుకుంటాము."

"ఓ.కె. సర్, అలాగే."

"అమ్మా! అంకితా, నాదొక చిన్న సందేహం- మరేమీ అనుకోవద్దు. ఇంతకీ ఇందుకు మీవారు అంగీకరించారా? లేదా? ఎందుకంటే ముందు ముందు ఎలాంటి సమస్యలు రాకూడదని నా ఉద్దేశ్యం. పైగా మీ భార్యా భర్తలిరువురి మధ్యా సరైన అవగాహన లేదని చాలామంది అనుకుంటున్నారు. ఇలా అంటున్నందుకు రియల్లీ అయామ్ వెరి వెరీ సారీ. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు కదా!"

"సర్, మీరు నా తండ్రి లాంటి వారు, నా మేలు కోరేవారు కాబట్టి నా వెనుక మాట్లాడకుండా నా ముందు మాట్లాడారు. అందుకు నేనెన్నడూ బాధపడను. ముఖప్రీతి మాటలు నాకు యిష్టం ఉండవు. సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. మా భార్యాభర్తల మధ్య సరైన

---

**పె**ళ్ళికి వెళ్తూ
ఆగిన వసంతానికి
చెట్లే విడిది

**చీ**కటి కోసం
రాత్రంగా వెదికింది
వెన్నెల బాల

**రో**జూ కంటుంది
చెట్టుకు వయసొచ్చి
పూల పిల్లల్ని

**బి**గి కౌగిలి
పంజరంలో చిక్కింది
పొలతి పక్షి

**పొ**లం పనిలో
తుండు కిరీటధారి
కర్షకరేడు

**చూ**పే యిక్కడ
దర్శనం మరెక్కడో
మనసు తీరు

**ప్రే**ళ్ళ సొగసు
వయారాలు పోయిన
ముగ్గులో చూడు

-మాధవీ సనారా

---

'అండర్‌స్టాండింగ్ లేదు' అనే రూమర్ ఎలా వచ్చిందో నాకు తెలియదు. గ్లామర్ ఫీల్డ్‌లో వున్న వారి మీద ఇలా ఉన్నవి-లేనివీ కల్పించి పుకార్లు పుట్టించే వారెందరో వుంటారు. అది మీకు తెలియని విషయం కాదు. అయినా కూడా మీరు నన్ను ప్రశ్నించారు. కాని నా భర్త ఇంతవరకూ ఏరోజు కూడా నా వృత్తిలో ఎలాంటి జోక్యం చేసుకుని ఎరుగరు. ఆయన గొప్ప విద్యావేత్త, వివేకి, మేధావి. నా ఈ వృత్తిలో ఎన్నో పరిచయాలు ఉంటాయి. ఎంతో మందితో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఎన్నో సమస్యలు-ఎన్నెన్నో సవాళ్ళు వుంటాయి. ఒక సమయం, ఒక చోటు అని వుండదు. ఇవన్నీ ఆయనకు తెలుసు. ఆయన అర్థం చేసుకోగలరు. ఇవేమీ తెలియకుండగనే ఆయన నన్ను వివాహం చేసుకున్నారా? నాకు ఆయన పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. దాన్ని నేను దుర్వినియోగం చేయనని ఆయనకు పూర్తి నమ్మకం. నన్ను కించపరిచే విధంగా ఆయన ఎన్నడూ ప్రవర్తించరు. నా భర్త చాలా విశాల భావాలు గల ఆధునిక వ్యక్తి. ఆయన నన్ను-నా అభివృద్ధిని ప్రోత్సహిస్తారే కాని నిరాశపర్చరు."

"అయినా, మీకొక విషయం చెప్పనా! ఆయన పర్మిషన్ తీసుకున్నాకే నేను స్టోరీ డిస్కషన్‌లో కూర్చున్నాను. ఆయన అనుమతి లేకుండా నేను ఏ పనీ చెయ్యను. మీరెలాంటి అనుమానాలు, భయాలు పెట్టుకోనక్కరలేదు."

"చాలా థాంక్స్ అమ్మా, నీ అభిప్రాయాలు, అవగాహన, ఆలోచనలు అందరికీ ఆదర్శం కావాలి."

"నేను ప్రాక్టికల్‌గా ఆలోచిస్తాను సార్. నాకో స్టార్స్ చాలామంది అంటుంటారు. ఇంత గ్లామర్, క్రేజ్ ఉండి కూడా అలాంటి డీ గ్లామర్ పర్సన్‌ను ఎలా చేసుకున్నావు?" అని.

"వాళ్ళకు నేను చెప్పేదొకటే-అందం అనేది మనసుకు గాని శరీరానికి కాదు."

"ఎర్రగా, బుర్రగా, అందంగా వున్న వారంతా మంచివారేనా? అందంతో, ఆశలతో నమ్మించి నట్టేట ముంచే వారెంత మంది లేరు? నేటి మహిళలు గ్లామర్‌ను, రంగుల ప్రపంచాలను, ఊహా లోకాలను, అభూత కల్పనలను, గాలి మేడలను ఛేదించుకొని వాస్తవ జగత్తులోకి అడుగిడి అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారు. విద్యావంతులై విచక్షణతో, వివేకంతో అన్ని రంగాలలో ముందుకు దూసుకు పోతున్నారు. కష్టపడి ఫలితాలు పొందుతున్నారు. నేటి మహిళలు దుర్బలులు, దుర్నీతిపరులు కారు. నేటి మహిళకు ఉన్న నిజమైన ఆస్తి-అండ వారిలోని ఆత్మస్థయిర్యం-నిజాయితీలు."

"సర్, నాకు కెరీర్ ఎంత ముఖ్యమో, సంసారం కూడా అంతే ముఖ్యం. నా భర్త కోసం నేను ఏమైనా చేయగలను. ఆయనే నా సర్వస్వం. నా ప్రాణం. ఆయన కంటే నాకేదీ గొప్పది, విలువైనది కాదు."

బీరువా చాటు నుండి అంకిత మాటలు వింటున్న అరవింద్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అతన్ని ఆవరించిన మత్తు పూర్తిగా దిగిపోయింది. తన కాళ్ళ క్రింది భూమి నెర్రిచ్చి తాను పాతాళంలోకి జారిపోతున్నట్టు అనిపించింది. అరవింద్‌లోని రాక్షసత్వం అంతరించి విచక్షణ మేల్కొంది. వివేకం పని చేయసాగింది. చేతిలోని కత్తి జారిపోయింది. తనపై తనకే అసహ్యం వేసింది. తనెంత మూర్ఖంగా ఆలోచించాడో, ఇంకెంత నీచంగా ప్రవర్తించాడో అర్థమైంది. అంకిత వ్యక్తిత్వం, ఔన్నత్యం అతన్ని పూర్తిగా మార్చివేశాయి.

✧ ✧ ✧

విలువలు కనుమరుగైపోతున్న ఈ పురుషాధిక్య సమాజంలో నిరంతరం నిరాదరణ, బానిసత్వం, వెట్టి, అరాచకం, అత్యాచారం, వేధింపులు, వివక్షతల నెదుర్కొంటూ కూడా; నీలోని అమూల్యమైన, సహజమైన, నిస్వార్థమైన ప్రేమ, త్యాగం, మాతృత్వం, ఓర్పు, ఆత్మీయత, అభిమానం, అనురాగాలను సర్వ ప్రాణులకు ఉదారంగా పంచుతూ సమిధవై ఈ విశ్వాన్ని నడిపిస్తున్న ఓ స్త్రీ మూర్తీ! నీకు శత సహస్ర కోటి నమస్సుమాంజలులు.

హేట్సాఫ్... హేట్సాఫ్... హేట్సాఫ్. ■